

ఉత్సాహంగా.. హోరాహోరీగా..
నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో 'సాక్షి' ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయి. బుధవారం మూడు మ్యాచ్‌లు హోరాహోరీగా జరిగాయి. -18లో



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.59,700
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,332
3 శాతం జీఎస్టీతో	రూ.5,492
నవర (8 గ్రా)	రూ.43,936

వాతావరణం
గరిష్టం/కనిష్టం
29.7 /22.5

బుధవారం గాలిలో 73 శాతం తేమ ఉంది. గురువారం చలితో కూడిన పొడి తావరణం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

2,58,311 మందికి పెన్షన్ల పంపిణీ



నారాయణ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న లక్ష్మి నాగదుర్గకు నగదు అందజేస్తున్న వలంటీర్ శంకర్

నెల్లూరు(పొగతోట): జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. తొలిరోజు 83.32 శాతం మంది లబ్ధిదారులకు నగదు అందజేశారు. 3,10,010 మందికి గానూ 2,58,311 మందికి పింఛన్ ఇచ్చారు. వలంటీర్లు తెల్లవారుజాము నుంచే పంపిణీ ప్రక్రియను ప్రారంభించారు. రైతులు, కార్మికులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఎక్కడుంటే అక్కడికి వెళ్లి డబ్బు ఇచ్చారు. ఈనెల 5వ తేది వరకు కానుక పంపిణీ చేయనున్నారు.

సహకారం అభినందనీయం



కలెక్టర్ చక్రధర్‌బాబుకు చెక్కు అందజేస్తున్న నారాయణమూర్తి

నెల్లూరు(పొగతోట): సామాజిక బాధ్యతలో భాగంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్‌ఆర్) ద్వారా సహకారం అందించడం అభినందనీయమని కలెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు అన్నారు. ముత్తుకూరు మండలంలోని ఇమామి ఆగ్రోటెక్ లిమిటెడ్ యూనిట్ అధికారులు సీఎస్‌ఆర్ కింద రూ.20 లక్షల చెక్కును బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో చక్రధర్‌బాబుకు అందజేశారు. కార్యక్రమంలో ఇమామి ఆగ్రోటెక్ లిమిటెడ్ యూనిట్ హెడ్ నారాయణమూర్తి, పరిశ్రమల శాఖ జోనల్ మేనేజర్ మారుతీప్రసాద్ పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షలకు 135 మంది గైర్హాజరు

వెంకటాచలం: వీఎస్‌యూ పరిధిలోని అనుబంధ కళాశాలల్లో బుధవారం నిర్వహించిన డిగ్రీ ఐదు, మూడో సెమిస్టర్ పరీక్షలకు 135 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని వర్సిటీ పరీక్షల నిర్వహణాధికారి డాక్టర్ ప్రభాకర్ తెలిపారు. ఉదయం నిర్వహించిన ఐదో సెమిస్టర్‌కు 68 మంది విద్యార్థులకు గాను, 58 మంది హాజరై 10 మంది గైర్హాజరయ్యారని తెలియజేశారు. మధ్యాహ్నం నిర్వహించిన మూడో సెమిస్టర్‌కు 1,452 మంది విద్యార్థులకు గాను, 1,327 మంది హాజరై, 125 మంది గైర్హాజరయ్యారన్నారు. కోవూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒక విద్యార్థిని డిబార్ చేశారని వెల్లడించారు.

టీజీపీ ఇన్‌చార్జి స్పెషల్ కలెక్టర్‌గా జేసీ

నెల్లూరు(పొగతోట): తెలుగుగంగ ఇన్‌చార్జి స్పెషల్ కలెక్టర్‌గా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌ను నియమిస్తూ కలెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్, సివిల్ సప్లై డీఎం (ఇన్‌చార్జి)గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ సెలవుపై వెళ్లారు. దీంతో పీఏ టు తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లును సివిల్ సప్లై ఇన్‌చార్జి డీఎంగా నియమించారు.

కళ్ల జోళ్ల పంపిణీకి టెండర్ల ఆహ్వానం

నెల్లూరు(పొగతోట): జిల్లాలో దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఉచితంగా కళ్ల జోళ్లు పంపిణీ చేసేందుకు అర్హులైన వారి నుంచి టెండర్లు ఆహ్వానిస్తున్నామని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ శర్వాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 2,500 కళ్ళ జోళ్లను విద్యార్థులకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 13వ తేదీ మధ్యాహ్నం రెండుగంటల్లోగా సీల్డ్ కవరులో టెండర్ దాఖలు చేయాలని సూచించారు.

సోమశిలలో 68.822 టీఎంసీలు

సోమశిల: సోమశిల జలాశయంలో బుధవారం సాయంత్రానికి 68.822 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పైతట్టు ప్రాంతాల నుంచి 1,710 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. జలాశయం నుంచి పెన్నార్ డెల్టాకు 3,920 క్యూసెక్కులు, ఉత్తరకాలువకు 730, దక్షిణకాలువకు 320, కండలేరుకు 50 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 68.822 మీటర్ల మట్టం నమోదైంది. సగటున 297 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో వృథా అవుతోంది.

ఊపిరి పోస్తున్నాయ్..

108 అంబులెన్స్‌లు ఊపిరి పోస్తున్నాయి. ప్రమాదాలు జరిగి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని సకాలంలో ఆస్పత్రికి చేరుస్తున్నాయి. అంతేకాకుండా మార్గమధ్యంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు రోగులకు, క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స చేస్తున్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 108 అంబులెన్స్ సేవలను ప్రవేశపెట్టారు. తర్వాతి కాలంలో వచ్చిన ప్రభుత్వం దీన్ని పట్టించుకోలేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక 108 రూపురేఖలు మారిపోయాయి. మూడేళ్ల కాలంలో లక్షలాది మంది సేవలు పొందారు.



జిల్లాకు ప్రభుత్వం పంపిన 108, 104 వాహనాలు వాహనాలు (ఫైల్)

- వాహనంలో ఆధునిక పరికరాల ఏర్పాటు
- గర్భిణులకు వరం
- నవజాత శిశువుల కోసం నియోనేటల్ అంబులెన్స్‌లు
- సాయం పొందిన వారు లక్షల్లో..

నెల్లూరు(అర్బన్): 108 అంబులెన్స్‌లు.. ఇవి జిల్లాలో రోడ్డు ప్రమాద క్షతగాత్రులు, అనారోగ్య బాధితులు, గర్భిణులు, పురిటిబిడ్డలు తదితరులను సకాలంలో ఆస్పత్రులకు చేర్చి ప్రాణాలు కాపాడుతూ అద్భుతమైన సేవలందిస్తున్నాయి. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 20 వాహనాలుండగా వాటిలో 16 వాహనాలు మాత్రమే పనిచేస్తుండేవి. వాటిలో కూడా కొన్ని ఎప్పుడూ మరమ్మతులకు గురవుతుండేవి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వైద్యరంగానికి పెద్దపీట వేశారు. ప్రతి మండలానికో అంబులెన్స్ ఏర్పాటు చేయించారు. అంతేకాకుండా ప్రతి వాహనంలో ఆధునిక యంత్ర పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రజలకు సత్వర వైద్యసేవలు అందుతున్నాయి.

ఆపదకాలంలో ఆదుకుంటున్న 108

ప్రతి మండలానికి..
ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలో 46 వాహనాలుండేవి. జిల్లాల పునర్విభజన జరిగాక 38 మండలాలు నెల్లూరు జిల్లా పరిధిలో ఉండగా వీటిలో 40 వాహనాలు అందుబాటులో ఉన్నాయి. ఈ అంబులెన్స్‌లలో వంద మంది వరకు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు, మరో 100 మంది పైలట్లు నిత్యం ప్రజలకు సేవలందిస్తున్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి 108 వాహనాల ద్వారా బాధితులను హాస్పిటల్స్‌కు తరలించారు. గర్భిణులకు సైతం అండగా నిలిచారు.

1,60,134 మందికి వైద్యసేవలు
రాష్ట్ర ప్రభుత్వం 108 ఎమర్జెన్సీ వాహనాలను ఆధునీకరించి అరబిందో ఫార్మా సంస్థతో ఒప్పందం చేసుకుంది. దీని ప్రకారం 2020 జూలై నుంచి సేవలు అందుబాటులోకి వచ్చాయి. అప్పటి నుంచి జిల్లాలో అత్యవసర వైద్యం పొందాల్సిన వారు, రోడ్డు ప్రమాదాలకు గురైనవారు, గర్భిణులు, కోవిడ్ బాధితులు తదితరులు 1,60,134 మంది 108 వాహనాల ద్వారా వైద్యసేవలు పొందారు.

ఆధునిక వైద్యపరికరాల ఏర్పాటు
➡ 108లో ఆధునిక వైద్య పరికరాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఆక్సిజన్ అందించే ట్రాన్స్‌పోర్టు వెంటిలేటర్‌ను ఏర్పాటు చేశారు. రోగులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నా.. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నా ప్రాణాపాయ పరిస్థితి నుంచి కాపాడేందుకు ఈ పరికరం ఉపయోగపడుతుంది.
➡ ఈసీజీ స్థాయిని నిరంతరం చూడడంతోపాటు బీపీని పర్యవేక్షించేందుకు, ఉష్ణోగ్రతల పరిశీలనకు మల్టీ పారామీటర్‌ను ఉంచారు.
➡ నాడి కొట్టుకునే విధానాన్ని, ఆక్సిజన్ శాతాన్ని తెలుసుకునేందుకు పల్స్ ఆక్సీమీటర్ ఉంది.
➡ నవజాత శిశువులు (పురిటి బిడ్డలు)కు ప్రాథమిక చికిత్స చేసేందుకు, తద్వారా వారి ప్రాణాలు కాపాడేందుకు అత్యాధునిక నియోనేటల్ పరికరాలతో కూడిన రెండు అంబులెన్స్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

సేవలను వినియోగించుకోవాలి



గతానికి భిన్నంగా 108 వాహనాలపై పర్యవేక్షణ ఉంది. ఆపదలో ఉన్న వారు ఫోన్ చేసిన 20 నిమిషాల్లోనే అంబులెన్స్ అక్కడికి చేరుతుంది. ఈఎంటీ, పైలట్‌లు సకాలంలో రోగులను, గర్భిణులను, క్షతగాత్రులను, ఇతర అనారోగ్య సమస్యలున్న వారిని హాస్పిటల్స్‌లో చేర్పించి కాపాడుతున్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఇదంతా జరుగుతోంది. దారిలో ఏమైనా ఇబ్బంది ఉన్నా ప్రాథమిక వైద్యసేవలు అందించేందుకు శిక్షణ పొందిన ఈఎంటీలు ఫోన్ ద్వారా డాక్టర్ల సలహాలు తీసుకుంటూ వైద్యసేవలందిస్తారు. ప్రజలు 108 సేవలను 100 శాతం వినియోగించుకోవాలి.
– పవన్‌కుమార్, 108, 104, 102 వాహనాల జిల్లా మేనేజర్

ఎంతమంది సేవలు పొందారంటే..

కోవిడ్ బాధితులు	15,125 మంది
గర్భిణులు	24,158 మంది
రోడ్డు ప్రమాద బాధితులు	15,808 మంది
కిడ్నీ బాధితులు, కొట్లాట కేసులు, గుండె సమస్యలు, జ్వరపీడితులు తదితరులు	1,05,043 మంది

తిరుమల గురవమ్మ. వయసు 25 ఏళ్లు. భర్త పేరు పిచ్చయ్య. ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన వీరు బాతులను మేపుతుంటారు. ఈక్రమంలో నెల్లూరుకు వచ్చి ఎన్టీఆర్ నగర్ సమీపంలో గుడారాలు వేసుకుని ఉంటున్నారు. ఆ సమయంలో గురవమ్మ గర్భిణి. రెండునెలల క్రితం రాత్రి 11 గంటల ప్రాంతంలో ఆమెకు నొప్పులు వచ్చాయి. సమీపంలోని వారు 108కు ఫోన్ చేశారు. సిబ్బంది 20 నిమిషాల్లో వాహనంతో అక్కడికి చేరారు. అప్పటికే పురిటినొప్పులు అధికంగా ఉండటంతో ఈఎంటీ శ్రీనివాస్ డాక్టర్‌తో మాట్లాడుతూ కాన్పు చేశారు. పండంటి మగబిడ్డ పుట్టాడు. అనంతరం పెద్దాస్పత్రిలోని ప్రసూతి విభాగానికి సురక్షితంగా చేర్చారు. దీంతో ఆ నిరుపేద కుటుంబసభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి ఘటనలు జిల్లాలో అనేకం జరిగాయి. 108 అంబులెన్స్‌ల వల్లే ఎందరో తల్లీబిడ్డల ప్రాణాలు నిలిచాయి.



గురవమ్మకు కాన్పు చేసి బిడ్డను బంధువులకు అప్పగిస్తున్న ఈఎంటీ (ఫైల్)

వైఎస్సార్‌సీపీ మీకేం తక్కువ చేసింది?

- ఎదిగేందుకు సీఎం వైఎస్ జగన్ అవకాశం ఇచ్చారు
- టీడీపీలో మీకు గౌరవం ఉంటుందా?
- ఎమ్మెల్యేలు శ్రీధర్‌రెడ్డి, రామనారాయణరెడ్డిపై ఆనం అరుణమ్మ, విజయకుమార్‌రెడ్డి ఫైర్



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి

నెల్లూరు(పొగతోట): 'నెల్లూరు రూరల్, వెంకటగిరి ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచి అన్నివిధాలా లాభపడ్డారు. వారు ఇప్పుడు పార్టీ మారడం ఏరుదాటాక తెప్ప తగలేయడం లాంటిదే. పార్టీ మీకేం తక్కువ చేసింది?' అని నెల్లూరు జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి ప్రశ్నించారు. నెల్లూరులోని జిల్లా జెడ్పీ సమావేశ మందిరంలో బుధవారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. అరుణమ్మ మాట్లాడుతూ నాయకులుగా ఎదిగే అవకాశం ఇచ్చినా పార్టీని కొందరు వీడుతున్నారని, ఇది సబబు కాదన్నారు. పార్టీని వీడి వెళ్లే వారి వల్ల ఎటువంటి నష్టం లేదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. ప్రజల కోసం నిత్యం శ్రమిస్తున్న సీఎంకు అందరూ అండగా ఉండాలన్నారు.

జగన్ దయతోనే ఎమ్మెల్యే అయ్యాడు
విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పార్టీని వీడి టీడీపీ తరఫున పోటీ చేస్తానని ప్రకటించాడన్నారు. వైఎస్సార్‌సీపీ ఆయనకు ఎంతో గౌరవం ఇచ్చిందని, టికెట్ ఇచ్చి గెలిపించిందన్నారు. పార్టీ అండతో ఎదిగి దానిపైనే బురద చల్లడం సరికాదన్నారు. ఎన్నికల సమయంలో పెద్దన్న.. పెద్దన్న అంటూ దండాలు పెట్టిన సంగతి మర్చిపోయాడన్నారు. సీఎం పిలుపు మేరకు 2019 ఎన్నికల్లో శ్రీధర్‌రెడ్డి విజయం సాధించడానికి శ్రమించామన్నారు. గెలిచిన తర్వాత ఆర్థికంగా ఎదిగేందుకు ప్రజలను, అధికారులను ఇబ్బందులు పెట్టాడన్నారు. రౌడీషీటర్ల చేత అధికారులపై దాడులు చేయించాడన్నారు. మూడు సంవత్సరాల నుంచి అరాచకాలను భరిస్తూ వచ్చామన్నారు. అధిష్టానం అరుణమ్మకు జెడ్పీటీసీ టికెట్ ఇచ్చి, చైర్‌పర్సన్ అవకాశం ఇచ్చిన సమయంలో ఎంతో గొడవ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని అరాచకాలు చేసినా పార్టీ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని ఇన్ని రోజులు మౌనంగా ఉన్నామన్నారు. అవసరం తీరిన తర్వాత పట్టించుకోకపోవడం శ్రీధర్‌రెడ్డి నైజమన్నారు. ఇతని నైజం చూసే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సీటు కూడా ఇవ్వలేదన్నారు. సీఎం జగన్ దయతో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచాడన్నారు. లోకేశ్, చంద్రబాబు, నారాయణను శ్రీధర్‌రెడ్డి కలిసి మాట్లాడాకే పార్టీ వీడుతున్నాడన్నారు. ఆయన చేసే తప్పులు అందరికీ తెలుసన్నారు. దానిని పక్కన పెట్టి ఫోన్ ట్యాపింగ్ అంటూ పార్టీపై నిందలు వేయడం సరికాదన్నారు. రూరల్ నియోజకవర్గంలో ఎవరికి టికెట్ ఇచ్చినా వారితో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

కార్యకర్తగానే ఉంటా..
మా అన్న రామనారాయణరెడ్డిపై అభిమానంతో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గానికి భారీగా నిధులు కేటాయిస్తే వాటితో పనులు చేయించాడని విజయకుమార్‌రెడ్డి అన్నారు. పనులు చేసింది రామనారాయణరెడ్డి జేబులోని డబ్బుతో కాదన్నారు. ఏమి తక్కువైందని నీ నోటి వెంట టీడీపీ మాటలు వస్తున్నాయన్నారు. తెలుగుదేశంలోకి వెళ్తానంటే వద్దని గతంలోనే చెప్పానన్నారు. సీఎం జగన్ దయతలిచి వెంకటగిరి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఆదరించాడన్నారు. సీఎం టికెట్ ఇవ్వకపోతే ఆనం రాజకీయం ఆ రోజే ముగిసిపోయేదన్నారు. అధిష్టానం ఆదేశిస్తే రామనారాయణరెడ్డి ఎక్కడ పోటీ చేసినా ఆయనకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తానని తెలిపారు. రామనారాయణరెడ్డి సోదరుడిగా కంటే సీఎం జగన్‌కు కార్యకర్తనని గర్వంగా చెప్పుకుంటానని చెప్పారు. నాకు ప్రాణహాని ఉందని ఆయన చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పార్టీ వీడాలనుకుంటున్న ఎమ్మెల్యేలు పదవులకు రాజీనామాలు చేసి వెళ్లాలన్నారు.

సీఎం అండతో సహకార బ్యాంకుల బలోపేతం

- డీసీసీబీలో నూతనంగా రెండు పథకాలు ప్రారంభం
- మండలానికి ఒక బ్రాంచ్ ఏర్పాటు
- ఆన్‌లైన్ విధానంలోకి సొసైటీ కార్యాలయాలు
- చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ సత్యనారాయణరెడ్డి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండతో సహకార బ్యాంకులను బలోపేతం చేస్తున్నట్లు డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తెలిపారు. నెల్లూరులోని గాంధీబొమ్మ సెంటర్ వద్ద ఉన్న డీసీసీబీలో బుధవారం బ్యాంకు పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకమండలి సమయంలో బ్యాంకు వ్యాపార లావాదేవీలు రూ.1,100 కోట్లు కాగా నేడు రూ.1,700 కోట్లకు చేరుకున్నామన్నారు. మరో రెండు నెలల్లో రూ.2 వేల కోట్ల వ్యాపార లావాదేవీలు చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. రైతులకు విరివిగా రుణాలు ఇవ్వడం, వసూలు చేయటం లాంటి విషయాలపై సిబ్బంది పనితీరు మెరుగ్గా ఉందన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా రైతులకు ఇప్పటికే సబ్సిడీపై 280 ట్రాక్టర్లు అందించామన్నారు. జిల్లాలోని అన్ని సొసైటీలను ఆన్‌లైన్ విధానంలోకి తీసుకొస్తున్నామన్నారు. సీఎం ఆదేశాల మేరకు అప్కాబ్ సహకారంతో మండలానికి ఒక బ్యాంకు బ్రాంచ్‌ని ఏర్పాటు చేసేలా సన్నాహాలు చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఇప్పటికే నూతనంగా 12 బ్రాంచ్‌లు మంజూరు అయ్యాయన్నారు. సమావేశంలో పలు తీర్మానాలు చేసి ఆమోదించినట్లు తెలిపారు. సమావేశంలో బ్యాంకు సీఈఓ డాక్టర్ శంకర్‌బాబు, పాలకమండలి సభ్యులు చలమారెడ్డి, రమణారెడ్డి, అలీ, నాబార్డ్ డీడీఎం రవిసింగ్, డీసీఓ తిరుపాల్‌రెడ్డి, బ్యాంకు జీఎం సరిత తదితరులు పాల్గొన్నారు.

తీర్మానాలు
➡ నూతనంగా ప్రవేశపెట్టనున్న ఎడ్యుకేషన్ లోన్ పథకం ద్వారా రూ.20 లక్షల వరకు రుణం ఇవ్వడం.
➡ 80 సంవత్సరాల వయసు నిండిన వారికి అత్యధికంగా వడ్డీ 8.25 అందించే సూపర్ సీనియర్ సిటిజన్ పథకం.
➡ గృహ నిర్మాణాలకు అందిస్తున్న రూ.20 లక్షల రుణాన్ని రూ.75 లక్షల వరకు పెంపు.
➡ డ్రోన్స్ కొనుగోలుకు రైతులకు 40 శాతం సబ్సిడీపై రూ.20 లక్షల రుణం.
➡ బంగారు ఆభరణాలపై ఇచ్చే రుణం గ్రాముకు రూ.3,500 నుంచి రూ.3,900కు పెంపు.
➡ పంట పొలాల అభివృద్ధి కోసం రైతులకు రూ.లక్షన్నర రుణం.
➡ ఇక నుంచి పేటీఎం ద్వారా సొసైటీలకు నగదు లావాదేవీలు.
➡ ఈ ఏడాదిలో పొదుపు గ్రూపులకు రూ.200 కోట్ల రుణాలు.
➡ సొసైటీల్లో బంగారు ఆభరణాలపై ఇచ్చే రుణాల కోసం 19 సొసైటీలకు రూ.6 కోట్లు సాయం.

బడ్జెట్‌పై మిశ్రమ స్పందన

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై వివిధ వర్గాల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. జిల్లాకు ప్రత్యేక ప్రయోజనం చేకూరలేదని ఆర్థిక నిపుణులు వెల్లడిస్తున్నారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో వేతన జీవులకు కొంత ఊరట లభించిందనే అభిప్రాయం కొందరిలో వ్యక్తమవుతోంది. పర్యాటక రంగానికి మరింత ఊతమిచ్చేందుకు దేఖో అప్నా దేశ్ కార్యక్రమంలో 50 పర్యాటక కేంద్రాలను సమగ్ర వినూత్న విధానంలో ప్రమోట్ చేస్తామని చెప్పారు. అయితే అందులో జిల్లాలోని ఏ ఒక్క పర్యాటక కేంద్రానికి ఊరట లేదు. ఉదయగిరి దుర్గం తదితర పర్యాటక కేంద్రాలున్నా వాటి ఊసేలేదు. ఎంతో ప్రతిష్టాత్మకమైన కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టులకు ప్రత్యేక నిధులు లభించలేదు. కాళహస్తి-నడికుడి రైల్వే లైన్ కథ కంచికి చేరింది. బ్రిటీష్ కాలం నుంచి వెలుగు వెలిగిన బిట్రగుంట రైల్వే అభివృద్ధి గురించి పట్టించుకోలేదు.

వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం లేదు



కేంద్ర బడ్జెట్ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తారని భావించాం. అయితే అనుకున్న విధంగా కేటాయింపుల్లేవు. రైతులకు కనీస మద్దతు ధరపై చట్టబద్ధత కల్పిస్తారని ఆశించాం. ఆ మేరకు చర్యలు చేపట్టలేదు. వ్యవసాయ రంగానికి రూ.1.25 లక్షల కోట్లు మాత్రమే కేటాయించారు. ఇందులో దేనికి ఎంత అనేది చెప్పలేదు. ఈ బడ్జెట్ రైతులకు నిరాశ కలిగించింది.
– సీహెచ్ కోటిరెడ్డి, రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షుడు

వారికి ఇచ్చి ఉండాల్సింది



రూ.7 లక్షల ఆదాయం వరకు ఉండే వారికి ఇచ్చే రిబేట్‌ను పాత పన్ను విధానంలో ఉండే వారికి కూడా వర్తింపజేసి ఉండాల్సింది. రూ.8 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చి ఉంటే బాగుండేది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచేందుకు ప్రత్యేక హోదా ప్రకటించాల్సి ఉంది. ఉద్యోగులు కోరుకునే విధంగా సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రకటించి ఉంటే బాగుండేది.
– సురేంద్రరెడ్డి, జిల్లా అధ్యక్షుడు, ఏపీటీఎఫ్

అవి ఉలవపాడు మామిడి కాదండోయ్!



హైవే పక్కన మామిడికాయలు అమ్ముతున్న దుకాణం



ఉలవపాడు ప్రాంతంలో పూత దశలో మామిడి చెట్టు

- జాతీయ రహదారిపై జోరుగా మామిడి అమ్మకాలు
- హైదరాబాద్, అనంతపురం నుంచి కాయలు
- ఉలవపాడు బ్రాండ్‌కు దెబ్బ

ఉలవపాడు: హైవేపై రయ్.. రయ్ మంటూ వాహనాలు వెళ్తుంటాయి.. పక్కన మామిడి దుకాణాలు కనిపిస్తే చాలు.. ఉలవపాడు వచ్చిందని అందరూ దిగి కాయలు కొని తీసుకెళ్తుంటారు. ఇది ప్రతి ఏడాది జరిగేదే.. సాధారణంగా ఉలవపాడు మామిడి ఏప్రిల్ చివరి వారం నుంచి జూలై వరకు ఉంటుంది. కానీ పదిరోజుల క్రితం ఇక్కడి జాతీయ రహదారిపై దుకాణాలు వెలిశాయి. కాయలు అమ్ముతున్నారు. వాహనదారులు ఉలవపాడు కాయలే కదా అని కొనుగోలు చేస్తున్నారు. అయితే సైజు, రుచి తక్కువగా ఉండటంతో ఇలా ఎందుకున్నాయని అనుకుంటూ వెళ్లిపోతున్నారు. కానీ ఈ మామిడి ఇక్కడ పండించింది కాదు. దూర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి ఉలవపాడు కాయలుగా చలామణీ చేస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఉలవపాడు మామిడికి ప్రత్యేక స్థానం ఉంది. రుచికి మేటిగా పిలుస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ కాయలు తిని అవాక్కవుతున్నారు.

వేరే ప్రాంతాల నుంచి..

ప్రస్తుతం ఉలవపాడు ప్రాంతంలో అమ్ముతున్న మామిడి కాయలు తెలంగాణ, మన రాష్ట్రంలోని అనంతపురం తదితర ప్రాంతాలవి. సీజన్‌కు ముందుగా కాయలు రావడం, మామిడి అంటే అందరికీ ఇష్టం ఉండటంతో వ్యాపారులు అసలు విషయం చెప్పకుండానే విక్రయిస్తున్నారు. వీటి రేట్లు కూడా ఎక్కువగానే ఉన్నాయి. సాధారణంగా సీజన్ సమయంలో ఉలవపాడు మామిడి బంగినపల్లె రకం కేజీ రూ.80 నుంచి రూ.100 వరకు పలుకుతుంది. కానీ ఇప్పుడు బయటి నుంచి తెస్తున్న కాయలను కేజీ రూ.180 నుంచి రూ.220 వరకు అమ్ముతున్నారు. ఈ సమయంలో కాయలు దొరకడమే కష్టమని మామిడి ప్రియులు అధిక రేటైనా కొనుగోలు చేస్తున్న పరిస్థితులు న్నాయి. ప్రస్తుతం 7 నుంచి 10 దుకాణాలు ఏర్పాటు చేశారు. సుమారు 30 టన్నుల వ్యాపారం జరుగుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఈ విక్రయాల వల్ల ఉలవపాడు బ్రాండ్‌కు మచ్చ వచ్చే పరిస్థితి ఉందని మామిడి ప్రియులు వాపోతున్నారు.

పూత దశలోనే..

పేరొందిన ఉలవపాడు మామిడి ప్రస్తుతం పూతదశలోనే ఉంది. ఈ ప్రాంతంలో సుమారుగా పదివేల ఎకరాల్లో మామిడి సాగు జరుగుతుంది. ప్రస్తుతం ఇక్కడ తోటలు పూత దశలో ఉన్నాయి. ఇక్కడి మామిడి కాయలు రావాలంటే సుమారు మూడు నుంచి నాలుగు నెలలు పడుతుంది.

ఉత్సాహంగా.. హోరాహోరీగా..

APMDC | APMDC FOUNDATION | SPL SAKSHI PREMIER LEAGUE

- కొనసాగుతున్న ఎస్పీఎల్ క్రికెట్ పోటీలు
- ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఓ వైపు ఫోర్లు, సిక్స్‌లు, మరో వైపు వికెట్లతో నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్ హోరెత్తింది. సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో 'సాక్షి' ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయి. రెండో రోజు బుధవారం మూడు మ్యాచ్‌లు హోరాహోరీగా జరిగాయి. గెలుపు కోసం జట్లు పోటీపడ్డాయి. దీంతో ప్రతి మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. అంపైర్లుగా చిట్టిబాబు, వాజిద్, స్కోరర్‌గా తరుణ్ వ్యవహరించారు.

SAKSHI | SAKSHI DIGITAL MEDIA GROUP



ఏసీ స్టేడియంలో మ్యాచ్ ఆడుతున్న క్రీడాకారులు

నేటి మ్యాచ్‌లు

- జెనెక్స్ డిగ్రీ కాలేజీ – జగన్స్ డిగ్రీ కాలేజీ.
- వివేకానంద డిగ్రీ కాలేజీ – ఆదిశంకర ఇంజినీరింగ్ కాలేజీ.
- నారాయణ ఇంజినీరింగ్ కాలేజీ, గూడూరు – ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజీ.

4.4 ఓవర్లలోనే..



వివేకానంద కళాశాల జట్టు

తొలి మ్యాచ్ నారాయణ ఇంజినీరింగ్ కాలేజీ టీం–సీ, వివేకానంద డిగ్రీ కాలేజీ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన వివేకానంద జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. నారాయణ జట్టు నిర్ణీత పది ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 51 పరుగులు చేసింది. ఎస్.సుజిత్ అధికంగా 12 పరుగులు చేశాడు. తదుపరి బ్యాటింగ్ చేసిన వివేకానంద జట్టు కేవలం 4.4 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 55 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. చినబాబు 2 సిక్స్‌లు, 3 ఫోర్లుతో 32 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. వివేకానంద జట్టులోని సందీప్ 2 ఓవర్లు వేసి 16 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు.

22 పరుగుల తేడాతో..

రెండో మ్యాచ్‌లో నారాయణ ఇంజినీరింగ్ కాలేజీ (గూడూరు), గీతాంజలి ఇంజినీరింగ్ కాలేజీ జట్లు పోటీపడ్డాయి. గీతాంజలి జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. నారాయణ (గూడూరు) జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 69 పరుగులు చేసింది. ఆదర్శ్ ఒక సిక్స్, ఒక ఫోర్‌తో అత్యధికంగా 20 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గీతాంజలి జట్టు పది ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 47 పరుగులకే పరిమితమైంది. దీంతో నారాయణ ఇంజినీరింగ్ (గూడూరు) జట్టు 22 పరుగుల తేడాతో నెగ్గింది. బౌలర్లు అజయ్ 2 ఓవర్లు వేసి కేవలం 5 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు, ఆదర్శ్ 2 ఓవర్లలో 9 పరుగులిచ్చి 2 వికెట్లు తీసి జట్టు విజయంలో ప్రధాన పాత్ర వహించారు.



నారాయణ ఇంజినీరింగ్ కాలేజీ (గూడూరు)

పరుగులు చేయకుండా కట్టడి



ఎన్‌బీకేఆర్ జట్టు

మూడో మ్యాచ్ ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కాలేజీ (విద్యానగర్), నారాయణ ఇంజినీరింగ్ కాలేజీ, నెల్లూరు (టీం–ఏ) జట్ల మధ్య సాగింది. టాస్ గెలిచిన ఎన్‌బీకేఆర్ జట్టు తొలుత బ్యాటింగ్‌కు దిగి 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 70 పరుగులు చేసింది. నరేంద్ర 15 పరుగులు (మూడు ఫోర్లు), జగదీష్ 16 పరుగులు (రెండుఫోర్లు) చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నారాయణ (టీం–ఏ)జట్టు 10 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 46 పరుగులు మాత్రమే చేసింది. ఎన్‌బీకేఆర్ జట్టు బౌలర్లు ప్రత్యర్థి జట్టు పరుగులు చేయకుండా కట్టడి చేశారు. మధు రెండు ఓవర్లలో ఒక వికెట్ తీసి 3 పరుగులు మాత్రమే ఇచ్చాడు. అలాగే శివారెడ్డి రెండు ఓవర్లు వేసి 8 పరుగులిచ్చి ఒక వికెట్ తీశాడు. దీంతో ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కాలేజీ జట్టు 24 పరుగుల తేడాతో విజయం సాధించింది.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

DIRECT FINAL YEAR
■Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629 [T-1950]

HOME TUTIONS
■1to X ఇంటర్, EAMCET, JEE Mains IIT & NEET లకు మీ ఇంటివద్దే/మా వద్ద సీనియర్లచే 100% ర్యాంకు గ్యారంటీ శిక్షణ. శ్రీ చరణ్ IIT & NEET అకాడమీ. 99635 18004 [NA-21659]

REAL ESTATE

■మనుబోలు హైవేకి 100 మీటర్స్ దూరంలో 16.5 Cents Land రెసిడెన్షియల్ Zone లో కలదు. Price : 37,50,000/-. సంప్రదించండి: 99499 21853, 63037 24464. [N-787839]

■స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడులోని శ్రీగిరి, రాజ్యలక్ష్మీ, వెంకటరమణ, వసుధ, ఆర్.కె, విజయలక్ష్మీ, కావేరి, సిరి లేఅవుట్లలోని ప్లాట్‌లు కొనబడును, అమ్మబడును. 98494 89529. [NA-5288]

FLAT FOR SALE
■Nellore to Gudur Highway - 200 mtrs, Ready to occupy 2BHK and 3BHK premium Flats from Rs. 2700/- Sq.ft. Cell : 70423 64999, 94407 30945. [NA-5310]

LAND FOR SALE
■పొదలకూరులో పార్లపల్లిలో 300 నిమ్మచెట్ల తోట అమ్మకం. 3బోర్లు, ట్రాన్స్‌ఫార్మర్, టేకుచెట్లు, కంచెతో 3 ఎకరాలు అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి: 98494 98231. [NA-5304]

PLOT FOR SALE
■దొడ్లడైరీ దగ్గర 25,27అం॥ DTCP ప్లాట్లు అం॥ 36వేలు మాత్రమే. & NTR నగర్ హైవేకి దగ్గర్లో అం॥ 40వేలకే 33అం॥ DTCP ప్లాట్లు. (నో మీడియేషన్). సంప్రదించండి: 98493 90606. [NA-21670]

■నెల్లూరురూరల్,ధనలక్ష్మీపురం, కాకుపల్లి, బుచ్చిలలో 20,25,30 అం॥ల నుడా అప్రూవ్ ప్లాట్లు అం॥ 78వేల నుండి 1లక్ష85వేలు. 40,50,60 సిమెంట్‌రోడ్స్,బ్యాంక్‌లోనుకలదు.9966731116. [NA-10439]

■నెల్లూరు నగరానికి అతి చేరువలో కృష్ణపట్నం పోర్టు రోడ్డుకి NUDA అప్రూవ్ గల 25 అం॥ల తూర్పుఫేస్ ప్లాట్లుకలవు. అం. కేవలం 75,999/- మాత్రమే, లోన్‌సదుపాయంకలదు.9941913783 [NA-11216]

■చిల్డ్రన్స్‌పార్కు రోడ్డు 15 అం॥ల ప్లాటు అమ్మకం, డెవలప్‌మెంట్‌కు 4ఫ్లోర్లు కట్టిన లక్ష బాడుగ, A.P.జెన్ కో దగ్గర 750 అం॥ల ప్లాటు అమ్మకం / లీజుకు. సంప్రదించండి : 63021 57919. [N-1226203]

■నెల్లూరు చుట్టుప్రక్కల 10 కి.మీ. పరిధిలో ప్లాట్లు కొనదలచిన వారు 1అంకణం 50,000/- to 2లక్షలు రూ॥లకు ప్లాట్లు కలవు. సంప్రదించండి: 98859 83223, 83176 93425. [NA-5255]

TO-LET
■అల్లూరు ట్యాంక్ సెంటర్, నల్లవారి తోటలో రెండు అంతస్తుల భవనం హాస్పిటల్స్, ఆఫీస్, గెస్ట్ హౌస్‌లకు కార్ పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి: 94410 03848. [NA-5271]

SERVICES

GOLD FINANCE
■బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర : ✆ 96590 57777 [B-846]

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786668]

SECOND SALE
■స్కూల్స్ మరియు కాలేజీలకు అవసరమైన విద్యార్థులు క్లాసు రూమ్‌లో చదువుకొనే మంచి నాణ్యమైన పాత బెంచీలు అమ్మబడును. సంప్రదించండి. సెల్: 92487 33309 [G-3925]

TRAINING

■విక్టోరియాస్ ఫ్యాషన్ డిజైనింగ్ ఇన్‌స్టిట్యూట్: టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటీషియన్ నేర్పించబడును. స్త్రీలకు మాత్రమే. 78010 54610. ఆన్‌లైన్ క్లాసులు కూడా చెప్పబడును. [NA-5285]

■కేంద్రప్రభుత్వంవారిఆధ్వర్యంలోగ్రామీణప్రాంత నిరుద్యోగులకు కంప్యూటర్‌హార్డ్‌వేర్&నెట్‌వర్కింగ్ మరియు టెక్నికల్ కోర్సులయందు ఉచిత శిక్షణ, భోజనం మరియు హాస్టల్ వసతి కల్పించి ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 98661 11223. [NA-10440]

WANTED

■Wanted Study hour Teachers to Deal with 1st - Xth Class Timing: 6am-7.45am &5.30pm-8.30pm. Cont:Priyanka School, Fathekhanpet, Nellore.Ph: 9440266743. [NA-2393]

■Sri Netaji Pilot School, Srinivasa Agraharam, Nellore - 524001. Wanted Social Teacher (8,9,10 Classes) Contact : 82976 62251. [NA-10441]

■ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-779875]

■ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు జీతం. మరిన్ని వివరాలకై సంప్ర॥ 6301728311 [G-779870]

■ప్రముఖ ఆఫీసు నందు నెల్లూరులో పని చేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. అర్హత: డిగ్రీ/బి.టెక్. జీతం: 10K to 12K + ఇన్సెంటివ్స్. సంప్రదించండి : 90100 96000, 90300 50505. [N-787843]

■మా సంస్థ నందు పనిచేయుటకు Tamil, Telugu & English తెలిసిన మేనేజర్ కావలెను. Job Location : Chennai. for more details Contact : 83282 56030. [N-781601]

■ప్రముఖ కంపెనీలో గవర్నమెంట్ ప్రాజెక్ట్ నందు పని చేయుటకు యువతీ / యువకులు కావలెను. అర్హత : 10th, Inter, ITI. or more details Contact : 91000 47215. [N-781602]

■Sun Diagnostic Laboratory నందు, నెల్లూరు కావలిలో పని చేయుటకు Lab Technicians & Pro (Marketing) లు కావలెను. వివరాలకు సంప్రదించండి. 84999 84222. [N-1226205]

■నెల్లూరు, హరనాథపురం మెయిన్ రోడ్‌లో AMR పెట్రోల్ బంకునందు నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు పంప్ బాయ్స్ కావలెను. జీతం : 12,000/- సంప్ర॥ 89852 64143, 94947 97343. [NA-5308]

■నెల్లూరులో మా ఆఫీస్ నందు పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. work from home అవకాశం కలదు. జీతం: 15000 + TA, DA - 3000. Cell : 88850 36769, 96407 20395. [NA-5309]

■ప్రముఖ MNC కంపెనీ నెల్లూరు ఆఫీసులో పని చేయుటకు యువతీ/మహిళలు కావలెను. అర్హత : 10 పైన, 18-30 సం॥ వయస్సు. జీతం: 10000 - 25000 వరకు. 9502918604, 8886652305. [NA-2395]

■రేమండ్ షాప్, నర్తకి సెంటర్, ఎన్‌టిఆర్ బొమ్మ దగ్గర, నెల్లూరు నందు పని చేయుటకు సేల్స్‌మెన్, హెల్పర్స్ కావలెను. 30 సం. లలోపువారు సంప్రదించండి. సెల్ : 93901 62762. [NA-543]

■మాగుంట లేఅవుట్ బెజవాడ గోపాల్‌రెడ్డి సర్కిల్ దగ్గర గల మా షోరూమ్‌లో పని చేయుటకు లేడీ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (మ్యారేజ్ అయిన వారు) కావలెను. సంప్రదించండి. 81431 19759 [NA-542]

■నెల్లూరులో మా ఆఫీసు నందు పని చేయుటకు లేడీ, Female only టెలీ కాలర్స్ అర్జంటుగా కావలెను. Qlf : 10th to P.G., with experience ఆఫీస్ టైమింగ్స్ 9 to 6 pm. 75690 47523. [NA-10446]

■నెల్లూరు, గాంధీ బొమ్మ వద్ద గల సూర్య ఆప్టికల్స్ నందు పని చేయుటకు ఆసక్తి గల వారు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి: 90302 34126. [NA-5298]

■వ్యవసాయరంగ ఉత్పత్తులను అమ్ముటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ. Freshers Also Apply. సంప్రదించండి : 91000 99441, 0861-3563368. [NA-5302]

■నెల్లూరులో Hima Cream ICE క్రీమ్ షాపు మరియు ఓనర్ పనులు చేయుటకు స్త్రీ/పురుష ఎగ్జిక్యూటివ్స్‌కావలెను.Qlf.డిగ్రీ.జీతం: 10000/- +భోజనం+ఆటోఛార్జ్ ఫ్రీ. సంప్ర: 78010 34111. [NA-21667]

■నెల్లూరు జిల్లాలో సెక్యూరిటి గార్డ్స్‌గా పని చేయుటకు 10th చదివిన యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. వివరములకు సంప్రదించండి: 94948 33654, 77026 42657. [NA-5303]

■KTMబైక్ షోరూం నందు పని చేయుటకు లేడీస్ & జంట్స్ కంప్యూటర్ ఆపరేటర్స్ కం సర్వీస్ అడ్వైజర్స్ కావలెను. బయోడేటాతో సంప్ర. వేదాయపాళెం - నెల్లూరు. 70135 69269. [NA-1462]

■సెక్యూరిటీఫీల్డ్‌లో మార్కెటింగ్ & ఆపరేషన్స్‌లలో అనుభవమున్న ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. 30వేలు జీతం+20వేలు ఇన్సెంటివ్స్ & TA, DA. Mega Force Security,Nellore. సంప్ర:76800 77930. [NA-5291]

■North Indian Chef సీనియర్ & జూనియర్ మరియు హెల్పర్స్ వెంటనే కావలెను. వివరములకు సంప్రదించండి: 63037 74434. [NA-21660]

■కనకదుర్గ వెహికల్ ఫైనాన్స్ నందు పని చేయుటకు కలెక్షన్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Note: నెల్లూరు టౌన్ & బుచ్చి లోకల్‌గా ఉండే వాళ్ళకి ప్రాధాన్యత. 98854 44618, 91000 77120. [NA-21657]

■త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం, జీ: 16K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్: 7569955551, 9848571888. [H-786829]

■షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్ వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 9391036931, 9246585901. [HA-10072]

■VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp Dr, Q: 9th- డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూ ఫ్రీ, Hyd, Ph: 7995984445 [HA-935]

■నెల్లూరు, సంతపేటలోని ప్రముఖ వాటర్ ప్లాంట్ నందు వాటర్ క్యాన్లు డెలివరి చేయుటకు ఆటో డ్రైవర్లు ఇద్దరు, ఒక హెల్పర్ కావలెను. జీతం: 15,000/- నిజాయతీగా క్రమం తప్పకుండా పనిచేసే వారు మాత్రమే సంప్ర:8328666341 [NA-5305]

■నెల్లూరు నగరంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పని చేయుటకు అనుభవజ్ఞులైన మార్కెటింగ్ స్టాఫ్-5 మంది, అకౌంటెంట్స్- 5 మంది కావలెను. అభ్యర్థులు పూర్తిబయోడేటా, ఆధార్‌కార్డు మరియు పాన్‌కార్డు జెరాక్స్ కాపీలతో సంప్రదించగలరు. సెల్: 94942 88807. [NA-21668]

■1. నెల్లూరుసిటీలో ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు 40సం॥లలోపు (జంట్స్) స్టాఫ్ కావలెను. 2. స్టాఫ్ అసిస్టెంట్స్-10మంది 3.మార్కెటింగ్ స్టాఫ్ - 15మంది, 4.ఆడిటర్ ఆఫీసునందు పనిచేసేఅకౌంటెంట్స్- 5 మంది. వివరములకు సంప్రదించండి: 94942 88807. [NA-21669]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.

మానవ మృగం

- మద్యం మత్తులో రెండో భార్య కుమార్తెపై లైంగికదాడి
- గుడ్లూరు మండలంలో ఘటన

గుడ్లూరు: మద్యం మత్తులో వావి వరసలు మరిచి రెండో భార్య కుమార్తెపై లైంగికదాడి చేసి సభ్యసమాజం తలదించుకునేలా ప్రవర్తించాడో మానవ మృగం. ఈ అమానుష ఘటన గుడ్లూరు మండలంలోని గుండ్లపాళెంలో మంగళవారం జరగ్గా బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు కథనం మేరకు.. ఉలవపాడు మండలం కె.రాజుపాళెం యానాది కాలనీకి చెందిన యాటగిరి ఏసుబాబు భార్య 15 ఏళ్ల క్రితం మరణించింది. అదే కాలనీలో భర్త వదిలేయడంతో కుమార్తెతో కలిసి నివాసముంటున్న ఓ మహిళను అతను రెండో వివాహం చేసుకున్నాడు. వీరు నాలుగేళ్ల క్రితం మండలంలోని గుండ్లపాళెం మన్నేరు ఏరు ఒడ్డున మామిడి తోటలో కాపలాకు వెళ్లి అక్కడే గుడిసె వేసుకుని నివాసం ఉంటున్నారు. మంగళవారం సాయంత్రం మామిడితోట దగ్గరలో ఆమె తన 19 ఏళ్ల కుమార్తెతో కలిసి పొలంలో పనులు చేసుకుంటోంది. పూటుగా మద్యం తాగి వచ్చిన ఏసుబాబు కుమార్తె వద్దకు వెళ్లి మామిడి తోటకు కంప కొట్టాలని తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. యువతి పెద్దగా కేకలు వేయడంతో తల్లి వెంటనే అక్కడికి వెళ్లింది. దీంతో ఏసుబాబు పరారయ్యాడు. మహిళ తన కుమార్తెను తీసుకుని ఉలవపాడు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి భర్త ఏసుబాబుపై ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు యువతిని వైద్య పరీక్షలు నిమిత్తం ఉలవపాడు వైద్యశాలకు తరలించారు. ఘటన గుడ్లూరు మండలంలో జరగడంతో ఫిర్యాదును బుధవారం ఇక్కడికి బదిలీ చేశారు. గుడ్లూరు సర్కిల్ సీఐ సుబ్బారావు, ఎస్సై ప్రసాద్‌రెడ్డి నిందితుడు ఏసుబాబు కోసం గాలిస్తున్నట్లు సీఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నవోదయలో చేరేందుకు
దరఖాస్తుల గడువు పెంపు

మర్రిపాడు: కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశం పొందేందుకు దరఖాస్తుల గడువును పొడిగించినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు జనవరి 31వ తేదీ వరకే గడువు పెట్టారన్నారు. విద్యార్థుల సౌలభ్యం కోసం ఈనెల 8వ తేదీ వరకు పొడిగించామన్నారు. ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రవేశపరీక్ష ఏప్రిల్ 29వ తేదీన నిర్వహిస్తారని పేర్కొన్నారు.

లారీని ఢీకొన్న మినీ లారీ

- డ్రైవర్ సజీవ దహనం



మంటల్లో కాలిపోతున్న మినీ లారీ

కావలి రూరల్: సిమెంట్‌లోడుతో వెళ్తున్న లారీని మినీ లారీ వేగంగా ఢీకొంది. దీంతో మినీలారీలో మంటలు చెలరేగి డ్రైవర్ సజీవ దహనమైన ఘటన బుధవారం సాయంత్రం దగదర్తి మండలం దామవరం జాతీయ రహదారిపై జరిగింది. బిట్రగుంట ఎస్సై బలరామయ్య కథనం మేరకు.. నర్సీపట్నం నుంచి చెన్నైకి కాఫీ గింజల లోడుతో మినీ లారీ వెళ్తోంది. ఈక్రమంలో దామవరం వద్దకు వచ్చే సరికి ముందు వెళ్తున్న సిమెంట్‌లోడు లారీని ఢీకొంది. దీంతో మినీలారీ క్యాబిన్‌లో ఉన్న వంట గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ సమయంలో నర్సీపట్నానికి చెందిన డ్రైవర్ బెన్నీసులు (40) ఇరుక్కుపోయి మంటల్లో సజీవ దహనమయ్యాడు. క్లీనర్ బోస్వామి బయటికి దూకేయడంతో స్వల్పగాయాలతో బయటపడ్డాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నమ్మించి నగదు కాజేసిన ఖాకీ

- కేసు నమోదు చేసిన పోలీసులు

నెల్లూరు(క్రైమ్): నమ్మకంగా ఉంటూ నగదు కాజేసిన ఏఆర్ కానిస్టేబుల్‌పై పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. నెల్లూరులోని వేదాయపాళెం పోలీసుల కథనం మేరకు.. బీవీనగర్‌లో ఎం.విజయలక్ష్మి నివాసం ఉంటున్నారు. ఆమెకు ముగ్గురు కుమార్తెలు. అందరికీ వివాహాలయ్యాయి. రెండో కుమార్తె మీనారెడ్డి డాక్టర్‌గా పనిచేస్తూ కుటుంబంతో బ్రిటన్‌లో స్థిరపడ్డారు. విజయలక్ష్మి జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ స్పోర్ట్స్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. అదే సంఘానికి ఏఆర్ కానిస్టేబుల్ వినయ్‌కుమార్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఉన్నాడు. 2011లో మీనారెడ్డి అత్త కృపామయిరెడ్డి నవలాకులతోటలోని ఆమె పొలాన్ని విక్రయించారు. 2015లో అత్త మృతి చెందారు. పొలం అమ్మిన సమయంలో ట్యాక్స్ చెల్లించకపోవడంతో పెనాల్టీ పడింది. ట్యాక్స్ చెల్లించాలని సంబంధిత అధికారులు మీనారెడ్డి భర్త అశోక్‌రెడ్డికి ఈ–మెయిల్స్ పంపారు. దీంతో ఆయన నవలాకులతోటలో 7.20 ఎకరాలను అమ్మి కొంత మొత్తంతో ట్యాక్స్ చెల్లించాలని నిర్ణయించుకుని, ఎవరైనా కొనేవారు ఉంటే చెప్పమని అత్త విజయలక్ష్మికి చెప్పాడు. ఈ విషయాన్ని ఆమె వినయ్‌కుమార్‌కు చెప్పడంతో స్థలాన్ని అమ్మిస్తానన్నాడు. ఈక్రమంలో పొలం కొనుగోలుదారులు వెంకటేశ్వర్లురెడ్డి, శేషయ్య, భాస్కర్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డి వద్ద వినయ్‌కుమార్ అడ్వాన్స్ కింద రూ.లక్షలు తీసుకుని ఆడిటర్‌కు ట్యాక్స్ కట్టకుండా.. కట్టానని విజయలక్ష్మి, మీనారెడ్డిని నమ్మించారు. గతేడాది డిసెంబర్‌లో ట్యాక్స్ చెల్లించే విషయమై అశోక్‌రెడ్డికి ఆడిటర్ ఫోన్ చేయడంతో వినయకుమార్ మోసగించిన విషయం వెలుగులోకి వచ్చింది. అప్పటి నుంచి విజయలక్ష్మి అతడికి ఫోన్ చేసి నగదు విషయమై అడుగుతుండగా సరైన సమాధానం చెప్పకుండా, ఫోన్ లిఫ్ట్ చేయకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు.

5న నామినేషన్ల స్వీకరణ

నెల్లూరు(పొగతోట): నెల్లూరు జిల్లా గవర్నమెంట్ ఉద్యోగుల సహకార పరపతి సంఘం లిమిటెడ్‌కు 9 మంది కార్యవర్గసభ్యులను ఎన్నుకోవడానికి ఈనెల 5వ తేదీన నామినేషన్లు స్వీకరిస్తామని అసిస్టెంట్ రిజిస్ట్రార్, ఎన్నికల అధికారి కేవీ రమణయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6న నామినేషన్ల పరిశీలన, 8న ఉపసంహరణ ప్రక్రియ, 12న పోలింగ్ నిర్వహిస్తామన్నారు. సాయంత్రం ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తామని తెలియజేశారు.

పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు



బ్రాయిలర్ (లైవ్) :	113
లేయర్ (లైవ్) :	80
బ్రాయిలర్ చికెన్ :	200
బ్రాయిలర్ స్కిన్‌లెస్ :	222
లేయర్ చికెన్ :	136

నిమ్మధరలు (కిలో)



పెద్దవి : రూ.35
సన్నవి : రూ.25
పండ్లు : రూ.8

అండర్-19 ప్రపంచకప్ విజేత జట్టుకు బీసీసీఐ సన్మానం

ఐసీసీ తొలిసారి నిర్వహించిన అండర్-19 మహిళల టి20 ప్రపంచకప్‌ను సాధించిన టీమిండియా సభ్యులను భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) బుధవారం అహ్మదాబాద్‌లో ఘనంగా సన్మానించింది. న్యూజిలాండ్‌తో ఆఖరి టి20 పోరుకు ముందు జరిగిన ఈ వేడుకలో బోర్డు ప్రకటించిన రూ. 5 కోట్ల నజరానాను భారత దిగ్గజం సచిన్ చేతుల మీదుగా అండర్-19 జట్టు కెప్టెన్ షఫాలీ వర్మ అందుకుంది. అమ్మాయిలు అద్భుతంగా రాణించారని కితాబిచ్చిన 'మాస్టర్'... ఈ ఘనతతో మరెంతో మంది మహిళా క్రికెటర్ల కలలకు ఊపిరి పోశారని అన్నారు.



గిల్ జిగేల్...



గిల్

- భారత ఓపెనర్ మెరుపు సెంచరీ
- ఆఖరి టి20 పోరులో టీమిండియా 168 పరుగులతో విజయం
- కివీస్‌పై 2-1తో సిరీస్ సొంతం

అహ్మదాబాద్: మోదీ స్టేడియంలో భారత్ పరుగుల మోత మోగించింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' శుబ్‌మన్ గిల్ (63 బంతుల్లో 126 నాటౌట్; 12 ఫోర్లు, 7 సిక్సర్లు) తన బ్యాటింగ్ సునామీని చూపించాడు. దీంతో ఆఖరి టి20లో టీమిండియా 168 పరుగుల భారీ తేడాతో న్యూజిలాండ్‌ను చిత్తు చేసి 2-1తో సిరీస్ గెలుచుకుంది. మొదట భారత్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 234 పరుగులు చేసింది. రాహుల్ త్రిపాఠి (22 బంతుల్లో 44; 4 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరిపించాడు. అనంతరం న్యూజిలాండ్ 12.1 ఓవర్లలో 66 పరుగులకే కుప్పకూలింది. 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' హార్దిక్ పాండ్యా నాలుగు వికెట్లు తీశాడు.

గిల్ విధ్వంసం

ఇషాన్ కిషన్ (1) రెండో ఓవర్లోనే నిష్క్రమించగా... గిల్, త్రిపాఠి కివీస్ బౌలర్లపై ఆకాశమే హద్దుగా చెలరేగారు. రెండో వికెట్‌కు ఈ జోడీ మెరుపులతో 7 ఓవర్ల వ్యవధిలోనే భారత్ 80 పరుగులు చేసింది. తర్వాత సూర్యకుమార్ (13 బంతుల్లో 24; 1 ఫోర్, 2 సిక్సర్లు) వేగంగా ఆడే ప్రయత్నంలో అవుటయ్యాడు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా క్రీజులోకి రాగా... 15 ఓవర్లలో భారత్ స్కోరు 156/3. శుబ్‌మన్ 44 బంతుల్లో 67 పరుగులతో ఉన్నాడు. గిల్ అప్పటిదాకా ఒక ఆట, 16వ ఓవర్ నుంచి మరో ఆట ఆడాడు. భారీ సిక్సర్లతో విరుచుకుపడిన గిల్... లిస్టర్, టిక్నర్, ఫెర్గూసన్ ఎలా ఎవరెదురైనా... బంతుల్ని అదేపనిగా బౌండరీ దాటించాడు. పాండ్యా ఆడిన బంతుల్ని మినహాయిస్తే... గిల్ 16 బంతులను వరుసగా 0, 6, 6, 1, 6, 4, 0, 6, 1, 4, 6, 1, 4, 1, 4, 6లుగా ధనాదంచేశాడు. దీంతో 4 ఓవర్లలోనే భారత్ 72 పరుగులు చేసింది. ఇందులో 56 పరుగులు గిల్‌వే! ఈ క్రమంలో 54 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఆఖరి ఓవర్లో పాండ్యా (17 బంతుల్లో 30; 4 ఫోర్లు, 1 సిక్స్) అవుట్‌కాగా కేవలం 6 పరుగులే వచ్చాయి.

భారత్ పేస్‌కు కివీస్ బ్యాటర్స్ వణికారు. మూడో ఓవర్లోనే కివీస్ 7 పరుగులకే 4 వికెట్లను కోల్పోవడంతో భారత్ విజయానికి బాటపడింది. మిచెల్, సాన్‌ట్నర్ మాత్రమే రెండంకెల స్కోరు చేశారు.



సిరీస్ ట్రోఫీతో కెప్టెన్ హార్దిక్

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: ఇషాన్ (ఎల్బీడబ్ల్యూ) (బి) బ్రేస్‌వెల్ 1; గిల్ (నాటౌట్) 126; త్రిపాఠి (సి) ఫెర్గూసన్ (బి) సోధి 44; సూర్యకుమార్ (సి) బ్రేస్‌వెల్ (బి) టిక్నర్ 24; పాండ్యా (సి) బ్రేస్‌వెల్ (బి) మిచెల్ 30; హుడా (నాటౌట్) 2; ఎక్స్‌ట్రాలు 7; **మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు) 234.**
వికెట్ల పతనం: 1-7, 2-87, 3-125, 4-228.
బౌలింగ్: లిస్టర్ 4-0-42-0, బ్రేస్‌వెల్ 1-0-8-1, ఫెర్గూసన్ 4-0-54-0, టిక్నర్ 3-0-50-1, ఇష్ సోధి 3-0-34-1, సాన్‌ట్నర్ 4-0-37-0, మిచెల్ 1-0-6-1. **న్యూజిలాండ్ ఇన్నింగ్స్:** అలెన్ (సి) సూర్య (బి) పాండ్యా 3; కాన్వే (సి) పాండ్యా (బి) అర్ష్‌దీప్ 1; చాప్‌మన్ (సి) ఇషాన్ (బి) అర్ష్‌దీప్ 0; ఫిలిప్స్ (సి) సూర్య (బి) పాండ్యా 2; మిచెల్ (సి) మావి (బి) ఉమ్రాన్ 35; బ్రేస్‌వెల్ (బి) ఉమ్రాన్ 8; సాన్‌ట్నర్ (సి) సూర్య (బి) మావి 13; ఇష్ సోధి (సి) త్రిపాఠి (బి) మావి 0; ఫెర్గూసన్ (సి) ఉమ్రాన్ (బి) పాండ్యా 0; టిక్నర్ (సి) ఇషాన్ (బి) పాండ్యా 1; లిస్టర్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం (12.1 ఓవర్లలో ఆలౌట్) 66. వికెట్ల పతనం:** 1-4, 2-4, 3-5, 4-7, 5-21, 6-53, 7-53, 8-54, 9-66, 10-66. **బౌలింగ్:** హార్దిక్ పాండ్యా 4-0-16-4, అర్ష్‌దీప్ సింగ్ 3-0-16-2, ఉమ్రాన్ మాలిక్ 2.1-0-9-2, కుల్దీప్ యాదవ్ 1-0-12-0, శివమ్ 2-0-12-2.

126 అంతర్జాతీయ టి20ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన భారత క్రికెటర్‌గా శుబ్‌మన్ గిల్ (126 నాటౌట్) గుర్తింపు పొందాడు. కోహ్లి (122 నాటౌట్; అఫ్గానిస్తాన్‌పై 2022 లో) పేరిట ఉన్న రికార్డును గిల్ సవరించాడు.

168 అంతర్జాతీయ టి20ల్లో పరుగుల తేడా పరంగా భారత్‌కిదే అతిపెద్ద విజయం. 2018లో ఐర్లాండ్‌పై 143 పరుగుల తేడాతో సాధించిన విజయం రెండో స్థానానికి వెళ్లింది.

5 భారత్ తరఫున మూడు ఫార్మాట్‌లలో (టెస్టు, వన్డే, టి20లు) సెంచరీ సాధించిన ఐదో క్రికెటర్‌గా గిల్ నిలిచాడు. గతంలో రైనా, కేఎల్ రాహుల్, రోహిత్, కోహ్లి ఈ ఘనత సాధించారు.

ఆంధ్ర 379 ఆలౌట్

ఎడమచేతి వాటంతో బ్యాటింగ్ చేసిన విహారి



విహారి

ఇండోర్: డిఫెండింగ్ చాంపియన్ మధ్యప్రదేశ్‌తో జరుగుతున్న రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 127.1 ఓవర్లలో 379 పరుగులకు ఆలౌటైంది. రెండో రోజు ఆటలో ఆంధ్ర కెప్టెన్ హనుమ విహారి (27; 3 ఫోర్లు) చేతి గాయంతో బాధపడుతున్నా జట్టు అవసరాలరీత్యా ఎడమచేతి వాటం బ్యాటింగ్ చేయడం హైలైట్‌గా నిలిచింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి మధ్యప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు కోల్పోయి 144 పరుగులు చేసింది. ప్రస్తుతం మధ్యప్రదేశ్ మరో 235 పరుగులు వెనుకంజలో ఉంది. ఆంధ్ర బౌలర్లలో శశికాంత్ రెండు వికెట్లు తీయగా... నితీశ్ కుమార్ రెడ్డి, పృథ్వీరాజ్ ఒక్కో వికెట్ తీశారు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 262/2తో ఆట కొనసాగించిన ఆంధ్ర ఒకదశలో 323/2తో పటిష్టంగా కనిపించింది. అయితే సెంచరీ పూర్తి చేసుకున్న కరణ్ షిండే (110; 12 ఫోర్లు, 2 సిక్స్‌లు)... రికీ భుయ్ (149; 18 ఫోర్లు, 1 సిక్స్) ఐదు పరుగుల తేడాలో అవుటయ్యాక ఒక్కసారిగా ఆంధ్ర ఇన్నింగ్స్ కుప్పకూలింది. 30 పరుగుల తేడాతో ఆంధ్ర జట్టు ఆరు వికెట్లు కోల్పోయి 353/9గా నిలిచింది. ఈ దశలో తొలి రోజు ఆటలో గాయపడి రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన కెప్టెన్ హనుమ విహారి క్రీజులోకి వచ్చాడు. చేతి గాయాన్ని లెక్కచేయకుండా తన సహజశైలి కుడిచేతి వాటం బదులుగా ఎడమచేతి వాటంతో విహారి బ్యాటింగ్ చేసి ఔరా అనిపించాడు. చివరి వరుస బ్యాటర్ లలిత్ మోహన్ (22 నాటౌట్; 3 ఫోర్లు)తో కలిసి హనుమ విహారి 26 పరుగులు జోడించి సారాంశ్ జైన్ బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరగడంతో ఆంధ్ర తొలి ఇన్నింగ్స్ ముగిసింది.

జాతీయ స్కూల్స్ చెస్‌లో తెలంగాణకు ఏడు పతకాలు



యశ్వి జైన్

సాక్షి, హైదరాబాద్: జాతీయ స్కూల్స్ చెస్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ క్రీడాకారులు పతకాల పంట పండించారు. తమిళనాడులో జరిగిన ఈ పోటీల్లో తెలంగాణకు ఏడు పతకాలు లభించాయి. ఇందులో ఐదు స్వర్ణాలు, ఒక రజతం, ఒక కాంస్యం ఉన్నాయి. అండర్-15 బాలుర విభాగంలో వేముల అద్వైత్ విఘ్నేశ్ (7.5 పాయింట్లు)... అండర్-15 బాలికల విభాగంలో యశ్వి జైన్ (7 పాయింట్లు)... అండర్-13 బాలుర విభాగంలో చల్లా సహర్ష (8 పాయింట్లు)... అండర్-11 బాలికల విభాగంలో మోదిపల్లి దీక్షిత (7.5 పాయింట్లు)... అండర్-9 బాలికల విభాగంలో పుంగవనం సంహిత (8 పాయింట్లు) పసిడి పతకాలు గెలిచారు. అండర్-7 బాలుర విభాగంలో ఆదుళ్ల దివిత్ రెడ్డి (7.5 పాయింట్లు) కాంస్యం, అండర్-7 బాలికల విభాగంలో బోగా వంశిక (7 పాయింట్లు) రజతం సాధించారు. పతకాలు సాధించిన వారికి నెలనెలా భారత గ్రాండ్‌మాస్టర్ ఎం.శ్యామ్‌సుందర్‌తో ఉచిత శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తామని తెలంగాణ రాష్ట్ర చెస్ సంఘం అధ్యక్షుడు కేఎస్ ప్రసాద్ ప్రకటించారు.

ప్రిక్వార్టర్స్‌లో సాయిప్రణీత్



బ్యాంకాక్: థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీలో హైదరాబాద్ ప్లేయర్ సాయిప్రణీత్ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. బుధవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో సాయిప్రణీత్ 21-13, 21-14తో మాడ్స్ క్రిస్టోఫర్సన్ (డెన్మార్క్)పై గెలుపొందాడు. మరో మ్యాచ్‌లో కిరణ్ జార్జి (భారత్) 21-17, 19-21, 23-21తో చెయుక్ యి లీ (హాంకాంగ్)ను ఓడించాడు. అయితే భారత్‌కే చెందిన సమీర్ వర్మ, ప్రియాన్షు రజావత్, మిథున్ మంజునాథ్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించారు. ప్రియాన్షు 21-14, 19-21, 25-27తో హియో క్వాంగ్ హీ (దక్షిణ కొరియా) చేతిలో... సమీర్ వర్మ 14-21, 16-21తో లీ షి ఫెంగ్ (చైనా) చేతిలో.. మిథున్ 18-21, 12-21తో నిషిమోటో (జపాన్) చేతిలో ఓడిపోయారు. మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో సిక్కి రెడ్డి-రోహన్ కపూర్ జోడీ 21-11, 21-16తో టై అలెగ్జాండర్-జోసెఫిన్ వు (కెనడా) ద్వయంపై గెలుపొంది ప్రిక్వార్టర్ ఫైనల్ చేరింది.

సినిమా



రజనీకాంత్

జైసల్మేర్‌లో జైలర్

రాజస్థాన్‌లోని జైసల్మేర్‌కు వెళ్లారు 'జైలర్'. రజనీకాంత్ హీరోగా నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'జైలర్'. రమ్యకృష్ణ, తమన్నా, శివరాజ్ కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో మోహన్‌లాల్ ఓ అతిథి పాత్ర చేస్తున్నారు. ఇటీవలే చెన్నైలో ఒక భారీ షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న 'జైలర్' చిత్ర యూనిట్ ఇప్పుడు 'జైసల్మేర్'కు చేరుకుంది. ఈ షూటింగ్‌లో పాల్గొనడానికి ఆల్రెడీ రాజస్థాన్‌లో ల్యాండ్ అయ్యారు రజనీకాంత్. ఈ షెడ్యూల్ దాదాపు రెండు వారాలు జరగనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రజనీకాంత్ – మోహన్‌లాల్‌పై కీలక సన్నివేశాలను ప్లాన్ చేశారని సమాచారం. ఇక ఈ చిత్రం ఈ ఏడాది ఆగస్టులో విడుదలయ్యే అవకాశం ఉంది.

హెలికాప్టర్‌లో షూటింగ్‌కి...



● కమల్‌హాసన్

హెలికాప్టర్‌లో షూటింగ్ లొకేషన్‌కు వెళుతున్నారు కమల్‌హాసన్. 1996లో హీరో కమల్‌హాసన్, దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వచ్చిన 'ఇండియన్' సినిమాకు సీక్వెల్‌గా వీరిద్దరి కాంబినేషన్‌లోనే 'ఇండియన్ 2' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం కడపలోని గండికోట విలేజ్‌లో జరుగుతోంది. తిరుపతి నుంచి గండికోట లొకేషన్‌కు రోజూ హెలికాప్టర్‌లో వెళ్తున్నారు కమల్‌హాసన్. కాగా కమల్ హెలికాప్టర్ రైడ్‌కు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రం షూటింగ్‌ను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి, కాల్షీట్స్, షూటింగ్ సమయం వృథా కాకుండా చూసేందుకు కమల్ ఇలా హెలికాప్టర్ రైడ్ చేస్తున్నారన్నది కోలీవుడ్ టాక్. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో సిద్ధార్థ్, రకుల్‌ప్రీత్‌సింగ్, బాబీ సింహా కీ రోల్స్ చేస్తున్నారు. ఈ సినిమా ఈ ఏడాదే విడుదల కానుంది.

పల్లెటూరి ప్రేమ



● 'శశివదనే'లో ఓ దృశ్యం

పార్వతీశం, జశ్విక జంటగా వైభవ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'తెలుసా.. మనసా..'. వర్షా ముందాడ, మాధవి నిర్మిస్తున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ను 'దిల్' రాజు విడుదల చేశారు. వైభవ్ మాట్లాడుతూ– ''ఓ గ్రామంలో బెలూన్స్ అమ్ముకునే మల్లిబాబు (పార్వతీశం), అదే ఊర్లో పనిచేసే హెల్త్ అసిస్టెంట్ సుజాత (జశ్విక)ను ప్రేమిస్తాడు. అయితే సుజాతకు మల్లిబాబు దూరం కావాల్సి వస్తుంది. ఆ తర్వాత వారిద్దరూ కలుసుకున్నారా? లేదా అనేది చిత్ర కథ'' అన్నారు. ''న్యూ ఏజ్ లవ్ స్టోరీ చిత్రమిది'' అన్నారు వర్షా ముందాడ, మాధవి.

ఆ పేరుని తెరపై చూడాలనుకున్నా!

– శౌరి చంద్రశేఖర్ టి. రమేష్

''మా నాన్న చంద్రశేఖర్‌గారు ప్రతివారం నన్ను ఏదో ఒక సినిమాకి తీసుకెళ్లేవారు. అలా చిన్నతనంలోనే సినిమాలపై ఇష్టం మొదలైంది. మా నాన్నగారు చనిపోయాక ఆయన పేరుని నా పేరులో పెట్టుకున్నాను. ఆ పేరుని తెరపై చూడాలనే నా కోరిక 'బుట్టబొమ్మ' ద్వారా తీరుతుండటం హ్యాపీగా ఉంది'' అన్నారు శౌరి చంద్రశేఖర్ టి. రమేష్. అనిఖా సురేంద్రన్, సూర్య వశిష్ఠ, అర్జున్ దాస్ ముఖ్య పాత్రల్లో రూపొందిన చిత్రం 'బుట్టబొమ్మ'. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ సినిమా ఈ నెల 4న విడుదల కానుంది. ఈ చిత్రం ద్వారా దర్శకునిగా పరిచయమవుతున్న చంద్రశేఖర్ టి.రమేష్ మాట్లాడుతూ– ''రామ్ గోపాల్ వర్మ గారి కార్పొరేషన్‌లో పని చేశాను. ఈశ్వర్ నివాస్‌గారు దర్శకత్వం వహించిన నాలుగు హిందీ సినిమాలకు పని చేశాను. ఆ తర్వాత సుకుమార్‌గారి వద్ద 'జగడం' నుంచి 'పుష్ప' సినిమా వరకు పని చేశాను. మలయాళ మూవీ 'కప్పేల'ని సితార వారు రీమేక్ చేస్తున్నారని తెలిసి, నేనే సంప్రదించాను. 'కప్పేల'లోని మెయిన్ పాయింట్ తీసుకొని తెలుగు నేటివిటీకి తగ్గట్లు 'బుట్టబొమ్మ'లో మార్పులు చేశాం. ఈ మూవీ తెలుగు ప్రేక్షకులను కచ్చితంగా అలరిస్తుంది'' అన్నారు.



● శౌరి చంద్రశేఖర్



● విజయ్, త్రిష

పదిహేనేళ్ల తర్వాత...

దాదాపు పదిహేనేళ్ల తర్వాత జోడీ కట్టారు హీరో విజయ్– హీరోయిన్ త్రిష. మహేశ్‌బాబు 'ఒక్కడు' తమిళ రీమేక్ 'గిల్లి' (2004)లో తొలిసారి జోడీ కట్టారు విజయ్, త్రిష. ఆ తర్వాత 'తిరుపాచ్చి'(2005), (తెలుగులో 'అన్నవరం'గా రీమేక్ అయ్యింది) తెలుగు 'అతనొక్కడే'కు తమిళ రీమేక్ 'ఆది' (2006), 'కురివి' (2008) సినిమాల్లో జంటగా నటించారు. తాజాగా విజయ్ కెరీర్‌లో 67వ చిత్రంగా తెరకెక్కుతున్న మూవీలో త్రిష హీరోయిన్‌గా నటిస్తున్న విషయాన్ని చిత్ర యూనిట్ ప్రకటించింది. దీంతో విజయ్, త్రిష ఐదోసారి స్క్రీన్ షేర్ చేసుకున్నట్లవుతుంది. 'మాస్టర్' తర్వాత హీరో విజయ్, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం ఇది. సంజయ్ దత్, ప్రియా ఆనంద్, అర్జున్ సర్జా, గౌతమ్ మీనన్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అనిరుధ్.

వింతగా మారబోతోంది



● బ్రహ్మానందం

తరుణ్ భాస్కర్ దాస్యం దర్శకత్వంలో భరత్ కుమార్, శ్రీపాద్ నందిరాజ్, ఉపేంద్ర వర్మ, శ్రీనివాస్ కౌశిక్, సాయికృష్ణ గద్వాల్, విజయ్ కుమార్ నిర్మిస్తున్న చిత్రం 'కీడా కోలా'. ఎనిమిది ప్రధాన పాత్రలతో ఈ మూవీ రూపొందుతోంది. వారిలో బ్రహ్మానందం ఒక కీలక పాత్ర చేస్తున్నారు. బుధవారం బ్రహ్మానందం పుట్టినరోజు సందర్భంగా ఆయన ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. 'మీ ప్రపంచం వింతగా మారబోతోంది' అని పోస్టర్‌పై క్యాప్షన్ ఇచ్చారు. ''ప్రతి ఇంట్లో ఉండే తాత పాత్రలో (వరదరాజు) బ్రహ్మానందంగారు కనిపిస్తారు'' అన్నారు తరుణ్ భాస్కర్.

తెరపైకి జాక్సన్ జీవితం



● మైఖేల్

పాప్ సంగీత సామ్రాజ్యానికి రాజుగా వెలిగిన మైఖేల్ జాక్సన్ జీవితంతో 'మైఖేల్' పేరుతో బయోపిక్ రూపొందనుంది. ఈ చిత్రానికి ఆంటోయిన్ పుక్వా దర్శకుడు. మైఖేల్‌గా ఆయన సోదరుడు జెర్మైన్ కుమారుడు జాఫర్ జాక్సన్ నటించనున్నారు. వెండితెరపై యాక్టర్‌గా జాఫర్‌కు ఇదే తొలి చిత్రం. ''మా అంకుల్ కథలో నటించడాన్ని గౌరవంగా భావిస్తున్నాను'' అన్నారు జాఫర్. ''మైఖేల్ జాక్సన్ లక్షణాలు జాఫర్‌లో చాలా ఉన్నాయి. మైఖేల్‌గా నటించగల ఒకే ఒక్క వ్యక్తి జాఫర్ అని నమ్ముతున్నాను'' అన్నారు నిర్మాతల్లో ఒకరైన గ్రాహం. ఇక 1958 ఆగస్టు 29న పుట్టిన మైఖేల్ జాక్సన్ 2009 జూన్ 25న మరణించిన విషయం తెలిసిందే.



● జాఫర్

లవ్.. యాక్షన్



● రక్షిత్, కోమలి

రక్షిత్ అట్లూరి, కోమలీ ప్రసాద్ జంటగా సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'శశివదనే'. గౌరీ నాయుడు సమర్పణలో అహితేజ బెల్లంకొండ నిర్మించిన ఈ సినిమా త్వరలో రిలీజ్ కానుంది. శరవణ వాసుదేవన్ సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'శశివదనే..' టైటిల్ సాంగ్‌ని డైరెక్టర్ హరీష్ శంకర్ రిలీజ్ చేశారు. కిట్టు విస్సాప్రగడ సాహిత్యం అందించిన ఈ పాటని హరిచరణ్, చిన్మయి శ్రీపాద పాడారు. ''లవ్, యాక్షన్ డ్రామాగా రూపొందిన చిత్రమిది'' అన్నారు సాయి మోహన్. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శ్రీపాల్ చోలేటి, కెమెరా: సాయికుమార్.

అయోమయంలో...



● రణధీర్, శుభశ్రీ

రణధీర్, శుభశ్రీ జంటగా ఊర శ్రీను దర్శకత్వంలో 'అయోమయంలో అరవింద' సినిమా ఆరంభం అయింది. డాక్టర్ ప్రసాద్ మూరెళ్ల సహకారంతో లెక్కల మహేంద్రా రెడ్డి నిర్మిస్తున్నారు. తొలి సీన్‌కి వి. శ్రీనివాసరెడ్డి కెమెరా స్విచ్చాన్ చేయగా, తుమ్మలపల్లి రామసత్యనారాయణ క్లాప్ కొట్టారు. మేడిది వెంకటేశ్వరరావు గౌరవ దర్శకత్వం వహించారు. ''సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న చిత్రమిది'' అన్నారు ఊర శ్రీను. ''ఇప్పటివరకు వచ్చిన కథలకు భిన్నంగా మా చిత్రకథ ఉంటుంది'' అన్నారు మహేంద్రా రెడ్డి. ''ఈ చిత్రంలో మంచి సందేశం ఇస్తున్నాం'' అన్నారు ప్రసాద్ మూరెళ్ల. ఈ చిత్రానికి కెమెరా: జి.అమర్, సంగీతం: శివ కాకాని.

Published and Printed by V.Murali on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited Survey No 158/1-B, Kondayapalem Village, Nellore Town, Nellore Dist - 524 004 A.P. and Printed at Jagati Publications Limited Survey No 158/1 - B, Kondayapalem Village, Nellore Town, Nellore Dist - 524 004 A.P.; Editor: V.Murali, (Responsible for selection of News under the PRB Act) Phone Nos. 0861 - 2333905, 906,907,908, Fax 2333909, RNI Regn No.APTEL/2008/23804.